GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 | సంచిక : 299 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 02.05.2025 | పేజీలు : 3

## శ్రామికులందరికీ ఉచిత ప్రమాద బీమా
### -డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**టి మీడియా, మే 1 ,అమరావతి :**
కార్మికులకు ఏపీ డిప్యూటీ సీఎం శుభవార్త చెప్పారు. దేశ నిర్మాణంలో శ్రామికుల పాత్ర అత్యంత కీలకమని, వారు లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదని ఆయన అన్నారు. కార్మిక దినోత్సవం (మేడే) పురస్కరించుకుని నేడు ఆయన శ్రామికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగించారు.



శ్రామికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.ఇకపై కార్మికులను 'కూలీలు' అని కాకుండా 'ఉపాధి శ్రామికులు' అని గౌరవంగా సంబోధించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పని ప్రదేశంలో ప్రమాదవశాత్తూ మరణించిన ఉపాధి శ్రామికుడి కుటుంబానికి అందించే పరిహారాన్ని రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలకు పెంచుతున్నట్లు కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, ఉపాధి శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

# అసంఘటిత కార్మికుల కోసం విధానం
## దేశానికి రోల్ మోడల్ గా ఉంటుంది



### ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

**టీ మీడియా,మే 1,హైద్రాబాద్ బ్యూరో:**
తెలంగాణలోని అసంఘటిత కార్మికుల కోసం దేశానికి రోల్ మాడల్గా ఉండే ఒక మంచి విధానం తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వం ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతున్న తరుణంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచనను వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.


ఈ సందర్భంగా కార్మిక సోదరులందరికీ ముఖ్యమంత్రి గారు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.మే డే రోజున కార్మిక సోదరులకు మాటిస్తున్నా. ఏ వెసులుబాటు ఉన్నా ప్రతి రూపాయి కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టే బాధ్యత తీసుకుంటా. ఒకనాడు నష్టాల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు జరుగుతున్న ఆర్టీసీలో ఈరోజు లాభాల బాటలో నడిచి జీతాలు చెల్లించుకునే స్థాయికి చేరుకోవడంలో కార్మికుల కృషి ఎంతో ఉంది. ఆర్టీసీని గాడిలో పెట్టి లాభాల వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నాం.సమ్మెకు వెళ్లాలని చర్చలు చేస్తున్నారు. ఈ సంస్థ మీదే. ఏమాత్రం పట్టింపులకు వెళ్లొద్దు. రాజకీయంగా ఎవరైనా ప్రోత్సహిస్తే, ఏదైనా తప్పుగా నిర్ణయం తీసుకుంటే మొత్తం వ్యవస్థ దెబ్బతినే పరిస్థితి ఉందన్న విషయాన్ని ఆలోచన చేయండి.మంత్రి తో




చర్చించండి. చేయగలిగిందేమున్నా చేస్తాం. ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతున్న ప్రభుత్వాన్ని మళ్ళీ సమ్మెల పేరుతో ఏదైనా పొరపాటు జరిగితే, మళ్లీ పునరుద్ధరించడానికి అవకాశం కూడా లేని పరిస్థితులు తలెత్తుతాయి.మీ అందరి సహకారంతో అన్నింటా తెలంగాణ నంబర్ వన్గా ఉంది. కార్మిక చట్టాలను సవరించి కార్మికులను ఆదుకునే విధానాన్ని తెచ్చి దేశానికి మార్గదర్శిగా తెలంగాణ నిలబెడుతాం. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు, ఆర్టీసీ కార్మికులు, విద్యుత్ శాఖ కార్మికులు, అసంఘటిత కార్మికుల పాత్ర మరువలేనిది. వారిని ఆదుకోవాలనే ఆలోచనతో సవరించుకుంటూ, సరిచేసుకుంటూ పాలన పరమైన ఎన్నో నిర్ణయాలు తీసుకుంటున్నాం.సింగరేణి సంస్థ లాభాల బాటలో నడవడమే కాకుండా గతంలో ఎప్పుడూ లేని స్థాయిలో కార్మికులకు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు బోనస్ చెల్లించాం. బీమా సౌకర్యం అమలు చేస్తున్నాం. సింగరేణి సంస్థలను లాభాల బాటలో నడిపించడమే కాకుండా బొగ్గు ఉత్పత్తి పెంచి, కొత్త గనులను కేటాయించి నూతనంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రయత్నిస్తున్నాం. సింగరేణిలో దాదాపు 400 పైచిలుకు కారుణ్య నియామకాలు చేపట్టాం. ఆర్టీసీలోనూ కారుణ్య నియామకాలు చేపట్టాం.రైతు భరోసా, రైతు రుణమాఫీ, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, ఆడబిడ్డలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, నిరుపేదలకు సన్నబియ్యం ఇలా రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకం ఆగలేదు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. ఇన్ని చేసినా సరిపోతాయని భావించడం లేదు. ఇంకాసమస్యలున్నాయి. కార్మికులకు కష్టాలున్నాయి. వాటన్నింటినీ పరిష్కరించాలంటే కొంత సమయం కావాలి.తెలంగాణలో పూర్తి చేసిన కులగణన ఈరోజుదేశానికిఆదర్శవంతంగా నిలబడింది. తెలంగాణ మాదలే ఈరోజు కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసి వచ్చింది. కులగణన చేస్తామన్నాం. చేశాం. ఎస్సీ వర్గీకరణ చేస్తామన్నాం. చేశాం. ఉద్యోగాలు ఇస్తామన్నాం. ఇచ్చాం. సన్న బియ్యం ఇచ్చాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం... ఇలా చేయగలిగింది ప్రతిదీ చేస్తున్నాం. ఏదైనా సమస్య ఉంటే మీకే చెప్పుకుంటాం. సహకరించండి" అని ముఖ్యమంత్రి గారు వివరించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు గారు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 20 లక్షల మందికి ఉపాధి

- అవినీతిరహిత పరిపాలన
- కార్మికుల కోసం 100 పడకల ఆస్పత్రులు
- సీఎం చంద్రబాబు



**టి మీడియా, మే 1 ,నెల్లూరు :**రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే సహించలేనివారు ఉన్నారని సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్థానిక ఎస్టీ కాలనీలో పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు.20 లక్షల మందికి ఉపాధి కల్పించి అవినీతిరహిత పరిపాలన ఇస్తాం: సీఎం చంద్రబాబు

**175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు**

అనంతరం మేడే సందర్భంగా రాష్ట్రంలో తొలిదశలో పూర్తిచేసిన 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. నారంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్గా ప్రారంభోత్సవం చేశారు. రూ.216 కోట్లతో ఈ 11 పార్కులను ప్రభుత్వం పూర్తి చేసింది. దీంతో పాటు మరో 39 ఎంఎస్ఎంఈ పార్కులను రూ.376 కోట్లతో అభివృద్ధి చేస్తోంది. పూర్తయిన పార్కులు అనకాపల్లి, పీలేరు, రాజానగరం, బద్వేల్, గన్నవరం, పాణ్యం, డోన్, ఆత్మకూరు (నారంపేట), దర్శి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో ఉన్నాయి. వీటితో పాటు రాంబిల్లిలోని ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్నూ (ఎఫ్ఎఫ్సీ) సీఎం ప్రారంభించారు. 2028 నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**కార్మికుల కోసం 100 పడకల ఆస్పత్రులు**

అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ దేశంలో అసంఘటిత కార్మికులే అధికమని, గత ఐదేళ్లు వీరు అనేక కష్టాలు పడ్డారని చెప్పారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి రూ. వేల కోట్ల ఆదాయం వస్తుందని కానీ ఆ ఆదాయాన్ని వదులుకుని మరీ ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నామని అన్నారు. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని అలాగే నాలా చట్టాన్ని రద్దు చేశామని తెలిపారు. కార్మికుల కోసం కర్నూలు, గుంటూరులో 100 పడకల ఆస్పత్రులు నిర్మిస్తున్నామని ఆంధ్ర యువతకు ఉపాధి కల్పించడానికి అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని సీఎం కొనియాడారు. ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి కొంతభాగం వారికి ఇచ్చి ఆ రైతులను కోటీశ్వరులుగా మారుస్తున్నామని వివరించారు. ఇప్పుడు రాజధానిలో భూముల విలువ పెరిగిందని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ఏదుల ఫేజ్2 రిజర్వాయర్ పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్



**టీ మీడియా, మే 1,వనపర్తి బ్యూరో :**
ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో గురువారం ఏదుల ఫేజ్ 2 రిజర్వాయర్ పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటక సాంస్కృతిక శాఖ. పురాస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి , వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బి. సంతోష్గారు. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఇరిగేషన్ శాఖ డిఈ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అమరావతి పునర్నిర్మాణ సభ
### - వైఎస్ జగన్కు ప్రభుత్వం ఆహ్వానం

**టి మీడియా, మే 1 , అమరావతి :**
అమరావతి పనుల పునఃప్రారంభానికి రావాలని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డికి ప్రభుత్వం ఆహ్వానం పంపింది. ప్రధాని చేతులమీదుగా జరిగే కార్యక్రమానికి రావాలని ఆయణ్ని ఆహ్వానించింది. ఈ మేరకు తాడేపల్లి నివాసంలోని జగన్ పీఎస్కు ఆహ్వాన పత్రికను అధికారులు అందజేశారు. కార్యక్రమానికి ఆయన హాజరుకావాలని కోరుకుంటున్నామని మంత్రులు తెలిపారు. ముఖ్యమైన కార్యక్రమానికి అన్ని పార్టీల భాగస్వామ్యం కావాలని ప్రభుత్వం పేర్కొంది.



## చార్ధామ్ యాత్రకు హెలికాప్టర్ సర్వీస్


**టి మీడియా, మే 1 ఢిల్లీ :**
ఇటీవలె చారుదామ్ యాత్ర ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ యాత్రకు వచ్చే భక్తులకు హెలికాప్టర్ సౌకర్యాం కల్పించారు. ఈ సర్వీసులు ఉత్తరాఖండ్లోని సోనప్రయాగలో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.ఐ ఆర్ సి టి సి ద్వారా టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చని అధికారులు చెప్పారు. రోజుకు 150మంది భక్తులను ఆయా ఆలయాలకు తరలిస్తామన్నారు.



భిన్నమైన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పకబ్బందీగా భద్రతా చర్యలు తీసుకొని ఈ సర్వీసును ప్రారంభించామన్నారు. ఈ ఏడాది 22లక్షల మంది చార్దామ్ యాత్రకు కోసం రిషికేశ్ ట్రాన్సిట్ క్యాంప్ రిజిష్టర్ చేసుకున్నారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడితో కేంద్ర ప్రభుత్వం భద్రతా బలగాలను అప్రమత్తం చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు బలగాలను మోహరించింది. మరోవైపు పహల్గాం ఉగ్రదాడితో కేంద్రం ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. ఈసారి చార్ధామ్ యాత్రకు పటిష్టమైన భద్రతను కల్పించనున్నారు. చార్ధామ్ యాత్ర మార్గాన్ని 15 సూపర్ జోన్లు, 41 జోన్లు, 217 సెక్టార్లుగా విభజించారు. ఈసారి యాత్ర మార్గంలో మొత్తం 624 సీసీటీవీ కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేశారు. తొమ్మిది మంది ఏఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులను యాత్ర మార్గాల్లో మోహరించనున్నారు.అక్షయ తృతీయ సందర్భంగా చార్ధామ్ యాత్ర ప్రారంభమైంది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హిమాలయ పర్వతాల్లో ఉండే యమునోత్రి, గంగోత్రి, కేదార్నాథ్, బద్రీనాథ్లను చార్ధామ్గా పేర్కొంటారు. ప్రతి ఏటా శీతాకాలంలో దాదాపు ఆరు నెలల పాటు మూసే ఉంటాయి. ఈ సందర్భంగా ఉత్తర్కాశీ జిల్లాలోని గంగోత్రి , యమునోత్రి ఆలయ ద్వారాలను ఉదయం 10:30 గంటలకు వేద మంత్రాల నడుమ తెరిచారు. ఇక శుక్రవారం రోజు కేదార్నాథ్ ఆలయం, ఆదివారంరోజున బద్రీనాథ్ ఆలయాలు తెరుచుకోనున్నాయి. మంగళవారం ఉదయం 11.57 గంటలకు అభిజిత్ ముహూర్తంలో ముఖబా గ్రామం నుంచి గంగోత్రి ధామ్కు బయలుదేరిన గంగామాత్ర డోలి.. బుధవారం ఉదయం అక్షయ తృతీయ రోజున డోలి గంగోత్రి ధామ్ చేరుకుంది. అలాగే, యమున పల్లకీ ఈ ఉదయం ఖర్సాలిలోని తన శీతాకాల నివాసం నుంచి బయలుదేరి యమునోత్రి ధామ్కు చేరింది. ఇక సాంప్రదాయ క్రతువులు ముగిసిన అనంతరం 11:55 గంటల నుంచి భక్తులకు దర్శనార్థం అనుమతిస్తున్నారు.

## భారత్లో పర్యటించనున్న అంగోలా అధ్యక్షుడు

**టి మీడియా, మే 1 ఢిల్లీ:**
త్వరలో భారతదేశానికి అంగోలా దేశాధ్యక్షుడు రానున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆహ్వానం మేరకు ఆదేశ ప్రెసిడెంట్ జోవో మాన్యువల్ గొన్వాల్వ్స్ లారెన్కో ఈనెల 1 నుంచి 4 ఇండియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనతో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను



బలోపేతమవు తాయని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. రెండు దేశాల మధ్య అత్యున్నత సమావేశాలు జరగనున్నాయి. ఈ పర్యటనలో భాగంగా సాంప్రదాయ వైద్యం, వ్యవసాయం, సాంస్కృతిక సహకార రంగాలలో అనేక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. భారతదేశం 1985లో అంగోలాతో అధికారిక దౌత్య సంబంధాలను ఏర్పరచుకుంది. అప్పటి నుండి ఆ దేశంతో దృఢమైన సంబంధాలను ఇండియా కొనసాగించింది.

## నేడు అమరావతి కీ ప్రధాని మోదీ

- 49,040 కోట్లరాజధాని పనులకు శంకుస్థాపన
- రైల్వేకు సంబంధించి మరో రూ.57,962 కోట్ల పనులు

**టీ మీడియా,మే 1,అమరావతి బ్యూరో:**
ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం (మే 2న) రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాజధానిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. దీనితో పాటు రాష్ట్రంలోని డీఆర్డీవో, డీపీఐఐటీ, ఎన్హెచ్ఏఐ, రైల్వేకు సంబంధించి రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి.ఇందులో భాగంగా సభ కోసం 3 వేదికలను ఏర్పాటు చేశారు. ప్రధాన వేదికపై ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా మొత్తం 20 మంది ఆసీనులు కానున్నారు. మిగతా వీవీఐపీల కోసం మరో వేదిక ఉండనుంది. దానిపై 100 మంది ఉంటారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఒక వేదిక ఉండనుంది. అమరావతి హిస్టరీ, సాంస్కృతిక ప్రాధాన్యం, నిర్మాణ ప్రణాళిక, భవిష్యత్ కార్యాచరణ, భూసమీకరణ విధానం వంటి అంశాల్ని మోదీకి వివరించేందుకు ప్రధాన వేదికకు వెనకవైపు అమరావతి పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నారు.సుమారు ఐదు లక్షల మంది సభకు హాజరవుతారని అంచనా. ఏపీలోని 26 జిల్లాల ప్రజలూ తరలిరానున్నారు. దానికి తగ్గట్టు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాజధాని చుట్టుపక్కల ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమగోదావరి, ఏలూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ మంది రానున్నారు. ఇందులో భాగంగా ఈ 8 జిల్లాలకు మొత్తం 6,600 బస్సుల్ని కేటాయించారు. మిగిలిన జిల్లాల్లోని 120 నియోజక వర్గాలకు



1,400 బస్సులు ఏర్పాటు చేస్తున్నారు. సభకు వచ్చే వారెవరికీ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ప్రజలు సభకు చేరుకునేలా 11 మార్గాలను సిద్ధం చేశారు. అదేవిధంగా 11 చోట్ల వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు.

**ట్రాఫిక్ ఆంక్షలు**

శుక్రవారం అమరావతి పునఃప్రారంభ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానుండటంతో విజయవాడ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నగర పరిధిలో 599 మంది ట్రాఫిక్ సిబ్బందితో 175 ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహించనున్నారు. భారీ వాహనాలు నగరంలోకి రాకుండా మళ్లింపులు చేపట్టారు. వీఐపీ, వీవీఐపీలు సురక్షితంగా సభా ప్రాంగణానికి చేరుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.జనం రావడానికి ఆసక్తి చూపుతుండడంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల నుంచి 2.81 లక్షల మందిని తరలించేందుకు యంత్రాంగం సన్నాహాలు పూర్తి చేసింది. వాహనాలు బ్రేక్ డౌన్ అయితే వెంటనే ఆ వెహికిల్ తొలగించేందుకు 10 క్రేన్లు అందుబాటులో ఉంచామని ట్రాఫిక్? పోలీసులు చెబుతున్నారు. ట్రాఫిక్ జాంలు జరగకుండా ఉండేందుకు డ్రోన్లు, అస్త్రం యాప్?తో నిఘా ఉంచుతున్నామని విజయవాడ ట్రాఫిక్ డీసీపీ కృష్ణమూర్తి నాయుడు అన్నారు.

## ప్రతి ఒక్క ఉగ్రవాదిని మట్టుబెడతాం :అమిత్ షా

3లో..

## కొలన్ హన్మంత్ రెడ్డి కి ఘన స్వాగతం



**టీ మీడియా, మే 1,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి విధేశీ పర్యటన విజయవంతంగా పూర్తిచేసుకొని స్వదేశానికి విచ్చేసిన సందర్బంగా శంషాబాద్ విమానాశ్రాయంలో ఘన స్వాగతం పలికిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారిని శాల్వాతో సత్కారించి మర్యాదపూర్వకంగా కలిశారు.



## మే డే సందర్బంగా రక్తదానం

**టీ మీడియా, మే 1, వనపర్తి బ్యూరో :** దానాల్లోకెల్లా మిన్న రక్తదానం అన్ని దానాల్లోకెల్లా మిన్న రక్తదానం. ఎందుకంటే ప్రాణాపాయ స్థితిలో వున్న వ్యక్తికి రక్తం ఇచ్చి ప్రాణం కాపాడడమంటే.అంతకన్నా పరోపకారం ఏముంటుంది? అన్నదానం, విద్యాదానం ఏ దానం చేయాలన్నా ప్రాణమున్న మనిషికే చేస్తాం. అలాంటి ప్రాణాలనే నిలబెట్టే మహత్తర దానం రక్తదానం. రక్తదానం సేవ మాత్రమే కాదు, ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలి. సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే మీకు పాదాభివందనం చేస్తుంది. సాటి మనిషిని బ్రతికించాలనే దయా గుణం, సరిపడు ఆరోగ్యం ఉంటే చాలు రక్తదానం చేయవచ్చు. మే డే కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,బాలకృష్ణ అశోక్,కోటేష్,మల్లేష్, రాములు యాదవ్, బాలు బ్రదర్, మెకానిక్ బృందం పాల్గొన్నారు.



## అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మెన్

**టీమీడియామే1,ఎండపల్లి:** వాలీబాల్,అథ్లెటిక్స్ పోటీలలో నైపుణ్యం సాధించడానికి వేసవి శిక్షణ శిబిరాన్ని మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో, ఉమ్మడి మార్కెట్ కమిటి చైర్మెన్ గుండేటి గోపిక విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఇ సందర్బంగా గోపికమాట్లాడుతూ.విద్యార్థులు ఇ శిక్షణ శిబిరాన్ని వినియోగించు కోవాలని పోటీలల్లో విజయం సాధించి గ్రామానికి ఉపాధ్యాయులకు తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకరావాలని క్రీడల ధ్వార ఆరోగ్యనికి మానసిక ఉల్లాసానికి తొడ్పాడుతాయాని అన్నారు.తదానంతరం క్రిడా ఉపాధ్యాయులు బైకని కొమురయ్య మాట్లాడుతూ.డివైఎస్ఓ డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వాలీబాల్,అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాలు ఇ నెల ఒకటవ తేదీ నుండి ముప్పై వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని.ఈ శిక్షణ శిబిరాన్ని మంజూరు చేసిన డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారికి అసోసియేషన్ కార్యదర్శికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తటిపర్తి శైలేందర్ రెడ్డి జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారంపల్లి కృష్ణారెడ్డి మారేపల్లి రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వాలీబాల్ కోచ్ బైకనీ కొమురయ్య అథ్లెటిక్స్ కోచ్ బైకని శివమణి సబ్బు సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.



## బాల్య మిత్రుని కుటుంబానికి బాసటగా

**-పదవతరగతి మిత్రుల ఔదార్యం**

**టీ మీడియా మే 1,ఎండపల్లి:** బాల్య మిత్రుని కుటుంబానికి బాసటగా నిలిచి 63 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఎస్ సి మిత్ర బృందం దాతృత్వం చాటారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లగా దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలివాలని తలచి తమతోపాటుచదువుకున్న బాల్యమిత్రునికి 2002 పదవతరగతి బ్యాచ్ మిత్రులు గురువారం మృతుని కుమార్తె పేరుమీద 58, వేల రూపాయల ఎల్ఐసి ఫిక్సడ్ బాండ్ ను,మరో 5,వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేసిమేమున్నామంటూ ఆ కుటుంబానికి బాసట గా నిలిచారు. ఈ సందర్భంగా మిత్రులు కోదురు పాక సతీష్, నిమ్మ దేవేందర్ లు మాట్లాడుతూ రాజేందర్ మృతి చెంది 20 రోజులు గడిచిన భౌతిక కాయం స్వగ్రామం చేరలేదని మృత దేహాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక మైన చొరవ తీసుకొని మృత దేహం వచ్చేలా సహాయ సహకారాలు అందించి తమమిత్రునికుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలనిమృతుని భార్యకు ప్రభుత్వ విభాగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం అందించాలని, పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదురుపాక సతీష్, సంకెనపల్లి నిమ్మ దేవేందర్, నిమ్మ సుమన్, వడకాపురం అశోక్, సతీష్,గంటయి రమ, దాసరి రజిత,సునీత, విజయలక్ష్మి, సత్యవతి, స్రవంతి శ్రీదేవి,గుండేటి మహేందర్,బూట్ల రమేష్,బూట్ల శ్రీనివాస్, సిరిపురం రాజేందర్, పోతు లక్ష్మణ్,గొల్లె ప్రశాంత్,ఎండి మైనుద్దీన్, మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి బీభత్సం -అంగన్వాడి తలుపులు ధ్వంసం



**టి మీడియా, మే 1 ,మల్హర్ రావు :** బుధవారం రాత్రి వీచిన ఈదురు గాలుల బీభత్సంతో మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో అంగన్ వాడి సెంటర్-3 తలుపులు ధ్వంసం అయ్యాయని అంగన్ వాడి టీచర్ అన్నపూర్ణ గురువారం తెలిపారు. ఉదయం అంగన్ వాడి సెంటర్ తీయడానికి వెళ్లిన నేపథ్యంలో తలుపులు ధ్వంసమైరని అన్నారు. ఈ విషయాన్ని మండల అంగన్ వాడిల సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల నిత్యావసర సరుకులు, ఆట వస్తువులు, తదితర వస్తువులు ఉన్నాయని అన్నారు. తలుపుల ధ్వంసం కావడంతో వీటికి రక్షణ లేకుండా పోతుందని, ప్రభుత్వం వెంటనే కొత్త తలుపులు పెట్టించాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

## జనన, మరణ రికార్డులతో

- ఓటర్ల జాబితాను అనుసంధానం
- భారత్ ఎన్నికల సంఘం



**టి మీడియా, మే 1 ఢిల్లీ :** నకిలీ ఓట్లను కట్టడి చేయడానికి ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. బోగస ఓట్ల ఏరివేతే లక్ష్యంగా మూడు విధానాలను కమిషన్ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. చనిపోయిన వారి కుటుంబికుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు వేచి చూడకుండా.. ఆర్‌జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించుకుంటారు" అని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్ట్ నంబర్ల సైజును పెంచనున్నట్లు తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

## టాపర్ అమూల్యశ్రీని అభినందించిన ఎమ్మెల్యే



**టి మీడియా, మే 1 చండూరు:** తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని గుడిసె అమూల్య శ్రీ, మండల ర్యాంకర్లను గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు క్యాంపు కార్యాలయం లో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన కోటయ్యగూడెంనకు చెందిన అమ్మాయి 590 మార్కులతో ఉమ్మడి నల్గొండ జిల్లా మొదటి ర్యాంకును స్టేట్ ర్యాంకు సాధించడం మునుగోడు నియోజకవర్గానికి గర్వకారణమని, అమ్మాయికి విద్యను అందించిన గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందిస్తున్నానని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేయిల పాఠశాలల్లో గాంధీజీ పాఠశాల మొదటి ర్యాంకును సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలని, ఒకసారి తక్కువ మార్కులు వచ్చాయి కుంగిపోకుండా అనునిత్యం పోరాడుతూనే ఉండాలని, ప్రతి విద్యార్థి ఓటమిని పాఠంగా స్వీకరించాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమి చెందానని ఇంట్లోనే కూర్చుంటే మళ్ళీ ఇప్పుడు ఎమ్మెల్యేగా తాను గెలిచే వాడిని కానని ఉదహరిస్తూ%ొ% తక్కువ మార్కులు వచ్చాయని ఎప్పుడూ కూడా కృంగిపోవద్దని, మునుముందు బాగా చదివి ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థుల్లో చైతన్యాన్ని నిలిపారు. సన్మానం పొందిన వారిలో మండల రెండవ ర్యాంకు పందిరి శివప్రియ రెడ్డి 579 మార్కులు, మండల మూడవ ర్యాంకు ధార హాసిని 577 మార్కులు, మండల నాల్గవ ర్యాంకు ఉప్పల రేణుక 575 మార్కులు, మండల ఐదవ ర్యాంకు నకిరేకంటి హన్సిక 574 మార్కులు, ఆవుల శివాని 574 మార్కులు, మండల ఆరవ ర్యాంకు తుమ్మల నేహ శ్రీ 573 మార్కులు, మండల ఏడవ ర్యాంకు పెండెం శృతి 572 మార్కులు, మండల ఎనిమిదవ ర్యాంకు పూజా వైష్ణవి, అజయ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, వెంకటేశ్వర్లు, పులిపాటి రాధిక, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### పీసీసీ కార్యదర్శి నరాల రత్నాకర్



**టి మీడియా, మే 1 ,కంఠేశ్వర్ :** కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని పీసీసీ కార్యదర్శి నరాల రత్నాకర్ అన్నారు. ఈ మేరకు గురువారం నిజామాబాద్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) ఆధ్వర్యంలో నిర్వహించిన 139వ మేడే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నరాల రత్నాకర్, మేడే జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నరాల రత్నాకర్ మాట్లాడుతూ.. కార్మికుల యొక్క శ్రమ మీదనే సంపద సృష్టించబడుతుందని, అలాంటి శ్రామిక జనానికి గుర్తింపుగా మేడే నిర్వహించడం అభినందనీయమని అన్నారు. స్వాతంత్రం రాకముందు భారతదేశంలో 14 గంటల పని దినం ఉండేదని, స్వాతంత్ర్య అనంతరం ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేస్తూ, కార్మికులకు సంఘాలను పెట్టుకుని, సమ్మె చేసే హక్కుని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. అదే మే డే స్ఫూర్తితో నేడు తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్, కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు, గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం చట్టాన్ని రూపకల్పన చేస్తుందని అన్నారు. సీనియర్ నాయకులు జావేద్ అక్రమ్ మాట్లాడుతూ.. కార్మికులందరూ సంఘటితంగా ఉండి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. వక్ఫ్ చట్టం తరహాలో, నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రుద్దే ప్రయత్నం చేస్తుందని, దీనిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, ఐ ఎన్ టి యు సి నాయకులు మల్యాల గోవర్ధన్, ధ్యారంగుల కృష్ణ, మున్సిపల్ యూనియన్ నాయకులు మారుతి, ఆటో యూనియన్ నాయకులు రెహమత్, కొరియర్ డెలివరీ బాయ్స్ నాయకుడు జమీర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల బీభత్సం.!



**టి మీడియా, మే 1 , మల్హర్ రావు:** మండల కేంద్రమైన తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల గ్రామాల్లో బుధవారం అర్ధరాత్రి అకాలంగా విచిన ఈదురు గాలులు బీభత్సం సృష్టించడంతో రైతులు, ప్రజలు అతలాకుతలం అయ్యారు. తాడిచెర్లలో మామిడి తోటల్లో చెట్లపై ఒక్క కాయలేకుండా నెలరాలాయి. రేకుల షెడ్ల ఇండ్లపై రేకులు ధ్వంసం అయ్యాయి. ఇంటి గోడలు నేలమట్టం అయ్యాయి. పెద్దపెద్ద వృక్షాలు నేలకొరిగాయి. కరెంట్ స్తంభాలు విరిగిపోయి, తీగలు తెగిపడ్డాయి. కోతకు ఉన్న పొలాలు నేలమట్టం కావడమే కాకుండా వరి గింజలు చేతికి రాకుండా రాలాయి. కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్ముకోవడానికి పోసిన ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. ప్రకృతి ప్రకోపంతో రైతులకు ఒకవైపు పంటల నష్టం, మరోవైపు ఇండ్లు ధ్వంసమవడంతో రైతులు కన్నీరుమున్నీరైయ్యారు. ఆరుగాల కష్టం అందకుండా పోయి తీరని నష్టం జరిగిందని రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో సర్వేలు చేయించి పంట నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు. లేదంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు. విద్యుత్ సరఫరా నిలిపిపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## ఉగ్రకుట్ర భగ్నం ,పలు ఆయుధాలు స్వాధీనం



**టి మీడియా, మే 1 , అమృత్ సర్ :** పహల్గాం ఉగ్రదాడితో దేశవ్యాప్తంగా జాతీయ భద్రతాపై కేంద్ర ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దేశ సరిహద్దు ప్రాంతాల్లో ఎల్లవేళాల అప్రమత్తంగా ఉండాలని ఆయా భద్రతా బలగాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా తీవ్రవాద కార్యకాలపాలను కట్టడి చేయడానికి సెర్చ్ ఆపరేషన్ కూడా కొనసాగుతుంది. ఈ క్రమంలో పంజాబ్ సరిహద్దులో భారీ ఉగ్రకుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. అమృత్ సర్ జిల్లా భర్‌పోల్ గ్రామంలో బీఎస్ఎఫ్-ఆ రాష్ట్ర పోలీసులు సంయుక్తం చేపట్టిన సెర్చ్ ఆపరేషన్‌లో పలు ఆయుధాలు గుర్తించాయి. బాంబులు, మూడు పిస్టల్స్, ఆరు మ్యాగజైన్స్, 50రౌండ్లకు సరిపోయే బుల్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు పోలీసులు.

## గోశాల వద్ద జెండావిష్కరణ..




**టి మీడియా, మే 1 కంఠేశ్వర్ :** ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా నాగారం గోశాల వద్ద సీపీఐ(ఎం) నగర కార్యదర్శి సుజాత జండా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్మికులకు 139 ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులను శ్రమ దోపిడీ చేస్తూ 20 గంటలు పని చేయించేవారన్నారు. ఆ కష్టాలు అమెరికా షికాగో నగరంలో కార్మికులు ఎదుర్కొన్నారు. బానిసత్వాన్ని తట్టుకోలేక 8 గంటల పని దినం కోసం కార్మికులు తిరుగుబాటు మొదలుపెట్టి సమ్మెలు చేసి, యజమాన్యానికి బుద్ధి చెప్పే క్రమంలో కార్మికుల ఐక్యత తట్టుకోలేక కార్మికులపై కాల్పులు జరిపిం. ఆ పోరాటాన్ని అణిచి వేయాలని ఎంతోమందిని కార్మికుల ప్రాణాల్ని పొట్టన పెట్టుకున్నారు. అయినా కార్మికులు వెనకడుగు వేయకుండా మేము చనిపోయినా రేపు భవిష్యత్తు తరాలకు ఫలితం దక్కాలని, వారి నెత్తుటి నుండి ఉన్నటువంటి ఎర్రజెండా ఈరోజు ప్రపంచవ్యాప్తంగా మేడే వేడుకలను జరుపుకుంటూ.. ఎప్పటికప్పుడు కార్మికుల సమస్యను పసిగడుతోందన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఉంటున్నది సీపీఐ(ఎం). ప్రజా సమస్యల ఉన్నంతవరకు ప్రజల కోసం ఎర్రజెండా ఎప్పుడు వెన్నంటే ఉంటది అని ప్రజలకు హామీ ఇస్తోంది. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చి షాపింగ్ మాల్ లలో, హాస్పటల్లో, అవుట్సోర్సింగ్ కార్మికుగా పనిచేస్తున్న అందరిపైనా శ్రమదోపిడి చేస్తూ నాలుగు లేబర్ కోట్లను రద్దుచేసి కార్మికుల హక్కులను కాల రాసింది. భవిష్యత్తులో కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలు తీసుకురాకుండా పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, రేఖ, లలిత, జమున, జ్యోతి, మాధవి, సత్యశీల, లక్ష్మి, సునీత, సంపత, ఫిరంగి భాయ్, శాలుబాయ్, రాణి, రేఖ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**టీ మీడియా, మే 1, వనపర్తి బ్యూరో :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని గురువారం టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కార్యాలయంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఆర్. రామాన్ గౌడు యుటిఎఫ్ జండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్,డి. కృష్ణయ్య మాట్లాడుతూ రోజుకు 14 గంటలకు బదులుగా, ఎనిమిది గంటల పనివిధానం కావాలని, పనికి తగ్గ వేతనాలు కావాలని ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాటం చేశారని, చికాగో నగరంలో జరిగిన పోలీస్ కాల్పుల్లో నేలకొరిగిన కార్మికులు రక్తంలోపుట్టిందే ఎర్రజెండా అని అన్నారు. మేడేను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు కోల్పోతున్న హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, హమీద్ , చిరంజీవి, సూరయ్య, ఎస్.వెంకటయ్య,డి.రాముడు,జి.కృష్ణ సి.రమేష్,బి.రాము, తదితరులు పాల్గొన్నారు.


## పేదప్రజల ఆరోగ్యభద్రత ముఖ్యమంత్రి సహాయనిధి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**టీ మీడియా, మే 01,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి ప్రాంతానికి చెందిన ఎస్. మంజుల కేరాఫ్ పాపిరెడ్డి ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు 1.75 లక్షల రూపాయలు మంజూరు చేయించి ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో బాధితులకు ఎల్వోసీ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్య సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ వైద్యం కోసం ఎదురుచూసేవారు ఎల్వోసీ ని పొంది చికిత్సను పొందాలన్నారు.

## తిరుమల లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**టీ మీడియా, మే 1,మేడ్చల్:** తిరుమల తిరుపతిలోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి వారి దివ్య ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను కడుపులో పెట్టి చూసుకుంటున్న కాంగ్రెస్

**సన్మానించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**



**టీ మీడియా, మే 1, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే వనపర్తి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మేడే కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో లక్షలాదిమందికి నిరంతరాయంగా సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సిబ్బంది కొరత తీర్చేందుకు కొత్త నియమకాలను చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మున్సిపల్ చట్టం ప్రకారం కార్మికులకు అందించే ప్రతి బెనిఫిట్ ను అందేలా చూస్తామని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం వనపర్తి పట్టణం బసవన్నగడ్డ లో లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆటో యూనియన్, ట్రాక్టర్స్ యూనియన్, కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్, కార్యాలయ సిబ్బంది, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, లైట్ మరియు హెవీ వెహికల్స్ సంఘం అధ్యక్షులు అయూబ్ ఖాన్, కార్మికులు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**టీ మీడియా,మే 1,పెద్దపల్లి బ్యూరో:** మంథని డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను గురువారం ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో FORTUNE మెడికేర్ హాస్పటల్ సౌజన్యంతో మంథని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం, కార్యక్రమాన్ని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడు తూ .జర్నలిస్టులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు. డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇళ్ల స్థలాలతో పాటు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని, శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ క్లబ్ ఎవరికి పోటీ కాదు వార్తలు సేకరించడంలో పోటీ పడతాం తప్ప ఎవరికీ పోటీ కాదన్నారు. ఈ క్లబ్ ఏ పార్టీకి అను సంధానం కాదని అన్ని పార్టీలతో సమతుల్యంగా పనిచేస్తుందని ఆయన వాక్యానించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయడమే ఈ క్లబ్బు ఉద్దేశమని క్లబ్బు అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా సభ్యులతో పాటు రాజకీయ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శిక్షణ పత్రం అందుకున్న వైద్య సతీష్



**టీ మీడియా మే 01:వెల్గటూర్:** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టర్ ఆదినారాయణ రెడ్డి ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షులు మైండ్ సెట్ ఎక్స్ పార్ట్ ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 187 బ్యాచ్ లో విజయవంతంగా ట్రైనింగ్ ముగించుకొని అటెండెన్స్,అసైన్మెంట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్థంభంపల్లి గ్రామానికి చెందిన వైద్య సతీష్ కు ఇంపాక్ట్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ సందర్భంగా వైద్య సతీష్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం జరిగిందని అలాగే తాను శిక్షణలో, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలలలో చదివే విద్యార్థిని,విద్యార్థులు మానసిక ఒత్తిడి కి లోను కాకుండా చదువులోను క్రీడాలోను ఉత్తమ ప్రతిభ కనబరిచేలా చదువు పట్ల ఆసక్తి కలిగేలా వారు అభివృద్ధి చెందె విధంగా స్కిల్స్ నేర్పిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి భవిష్యత్తులో ఎదయితే సాధించాలని అనుకున్నారో దానిపై చక్కటి అవగాహన కల్పించి వారిని ఉత్తమ విద్యార్థిని విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ విజయానికి సహకారం అందించినటువంటి ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను,అది గురు టీం ఆదినారాయణరెడ్డి ,రాజేశ్వరి వడ్లమని నేషనల్ ట్రెజరర్,చక్రి ప్రో రీజినల్ ప్రెసిడెంట్, కోఆర్డినేటర్స్ భవాని,మెంటర్స్ బాలమణి,జయమ్మ, ఇంపాక్ట్ ట్రైనింగ్లోసహాయసహకారాలు అందించినప్రతిఒక్కరికిపేరుపేరునాహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కార్మికుల జెండాను ఎగరవేసిన

### -మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**టీ మీడియా, మే 1,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గండిమైసమ్మ, గ్లాండ్ ఫార్మా కంపెనీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ మే డే సందర్భంగా కార్మికుల జెండాను ఎగరవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కార్మికులతో కలిసి కొద్దిసేపు ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మే డే సందర్భంగా కార్మిక శ్రమజీవులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం 5 లక్షల ప్రమాద బీమాను అమలు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా కంపెనీ కార్మిక నాయకులు, కార్మికులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

### -విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**టీ మీడియా, మే 1, వనపర్తి బ్యూరో :** పదవ తరగతి పరీక్షల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి చరిత్ర సృష్టించారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కే.సింధుశ్రీ 600కు గాను 574 మార్కులు సాధించి వనపర్తి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కృష్ణారెడ్డి అనే విద్యార్థి 538, అమృత 534 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విద్యార్థులను శాలువతో సన్మానించి విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ ఎండి.అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోని సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించి ఆశీర్వదించారు.



## తగ్గిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు

**టి మీడియా, మే 1 ఢిల్లీ :**

సామాన్యులకు ఎంతో అవసరమైన గ్యాస్ ధరలు కాస్త తగ్గాయి.. వాణిజ్య వ్యాపారులకు ఉపశమనం కలిగించడానికి.. చమురు మార్కెటింగ్ కంపెనీలు 2025 మే 1 నుంచి అమలులోకి వచ్చేలా వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను సవరించాయి. 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర గురువారం నుంచి తగ్గాయి.. అయితే.. ప్రాంతాల వారీగా ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య ఎల్ పి జి సిలిండర్ రిటైల్ అమ్మకపు ధర 15రూపాయల మేర ధర తగ్గింది.. నేటి నుండి రూ.1747.50.లుగా ఉంది.హైదరాబాద్ లో వాణిజ్య సిలిండర్ 19 కేజీల ధర.. రూ.1969 గా ఉంది.. రూ.16.5 ధర తగ్గింది. 47.5 కేజీల సిలిండర్ ధర రూ.4198.50 గా ఉంది.. రూ.41.5 ధర తగ్గింది.

గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధర హైదరాబాద్లో 14.2 కేజీలది రూ.905 గా ఉంది. ఈ ధరలో ఎలాంటి మార్పు లేదు.. 5కేజీల సిలిండర్ ధర రూ.335.5 గా ఉంది. దీని ధరలో కూడా ఎలాంటి మార్పుల లేదు..విజయవాడలో వాణిజ్య సిలిండర్ 19 కేజీల ధర.. రూ.1921 గా ఉంది.. రూ.44.5 ధర తగ్గింది. 47.5 కేజీల సిలిండర్ ధర రూ.4800 గా ఉంది.. రూ.110.5 ధర తగ్గింది.గృహావసరాలకు వినియోగించే ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ ధర విజయవాడలో 14.2 కేజీలది రూ.877.5 గా ఉంది. 5కేజీల సిలిండర్ ధర రూ.326 గా ఉంది.

**తగ్గిన ధరలు ఇవే..**

19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర ఈరోజు నుండి రూ.14.5 తగ్గింది. ఢిల్లీలో, 19 కిలోల వాణిజ్య సిలిండర్ రిటైల్ అమ్మకపు ధర నేటి నుండి రూ.1747.50. లుగా ఉంది. ముంబైలో రూ. 1699, కోల్కతా రూ.1851.50, చెన్నైలో రూ. 1906లుగా ఉంది.అయితే, గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు లేదు.. గత నెలలో, దేశీయ వంట గ్యాస్ లేదా గ్యాస్ ధరను పంపిణీ సంస్థలు సిలిండర్కు రూ.50 పెంచాయి.. గృహ వినియోగ వంట గ్యాస్ పెరిగిన ధర 8 ఏప్రిల్ 2025 నుండి అమలులోకి వచ్చింది. వివిధ నగరాల్లో %ూ+% సిలిండర్ల ధరలను తనిఖీ చేయడానికి మీరు ఇండేన్ అధికారిక వెబ్సైట్ను కూడా క్లిక్ చేయవచ్చు.స్థానిక పన్నుల కారణంగా దేశీయ వంట గ్యాస్ ధరలు రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి మారుతూ ఉంటాయి.. దేశీయ సిలిండర్ ధరలలో చివరి సవరణ గత సంవత్సరం మార్చి 1న జరిగింది. వాణిజ్య, గృహ సిలిండర్ల కోసం నెలవారీ సవరణలు సాధారణంగా ప్రతి నెల మొదటి రోజున జరుగుతాయి..

# అధిక పని గంటలు కార్మిక రక్తాన్ని పీల్చిపిప్పి చేయడమే

### -మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ



**టీ మీడియా,మే 1,ములకలపల్లి :** మండలంలో మండల వ్యాప్తంగా 139 వ మేడే కార్యక్రమాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముకమామిడి, తిమ్మంపేట, కమలాపురం,చలమన్ నగర్,రాచ్చన్న గూడెం సెంటర్లలో మే డే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మేడే జెండాను కార్మిక సంఘ మరియు హమాలి సంఘ నాయకులు ఆవిష్కరించడం జరిగింది.అనంతరం జరిగిన కార్యక్రమాలలో మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మరియు మాస్ లైన్ మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ..139 వ మే డే స్ఫూర్తిని తీసుకొని పని గంటల పెంపుదలను,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్సను తిప్పి కొట్టాలని,లివింగ్ వేతనాల సాధనకై,కనీస పెన్షన్ కై కార్మికులందరూ ఐక్యమై పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది.1886 మే ఒకటి న పాలక వర్గాల దమనకాండలో అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మిక వర్గం రక్తం చిందించింది.ఉరికొయ్యాలను సైతం లెక్క చేయ సాధించిన పోరాట ఫలితమే.8 గంటల పనిని ప్రపంచం ఆమోదించవలసి వచ్చింది అని,చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపట్టాలనీ కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోరుతూ మే డే ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో పాల్గొన్న నాయకులు కార్మిక సంఘ మండల కార్యదర్శి శాస్త్ర శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు,రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,పుప్పాల నాగేశ్వరరావు,బండారు నాగేంద్రబాబు,పద్దం లక్ష్మణరావు హమాలీ సంఘ నాయకులు బత్తుల ఆంజనేయులు గడ్డిగుర్ల ఐలయ్య పార్టీ గ్రామ కమిటీ నాయకులు కీసరి బాబురావు కొండ్రు శ్రీను కీసరి గోపాలరావు కనితి వెంకటేశ్వర్లు కొర్సా రాంబాబు.మడకం ఎర్రన్న,కారం పండు,మడకం రవి,మడకం అది,సవాళ్ల శివ తిమ్మంపేట గ్రామ కమిటీ కార్యదర్శి చుక్కా వెంకన్న,సీనియర్ నాయకులు ఊటుకూరి జోగానందం,కోటోజి ఆదిలక్ష్మి, కదారి మంగమ్మ,గ్రామ నాయకులు పోతుగంటి లక్ష్మయ్య,చుక్కా శ్రీను,రాయల నారాయణ( నడిపోడు) లింగంపల్లి మధు, వనమా వరప్రసాద్, కోటోజి సుధాకర్, పుట్టతోగు గ్రామ కమిటీ కార్యదర్శి సున్నం కృష్ణ తదితర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## కులగణన బీసీల ఆశల దీపం

### -బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి



**టీ మీడియా,మే 1,ఖమ్మం:**

దేశవ్యాప్తంగా కులగణన చర్చ సాగుతున్న తరుణంలో, బీజేపీ ఖమ్మం జిల్లా నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కులగణన అనేది సామాజిక న్యాయానికి బీజం వేయగలిగే చారిత్రక ప్రక్రియ అని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఖమ్మం జడ్పీ కార్యాలయంలో బీజేపీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నేతలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, బీసీ వర్గాల సంక్షేమానికి మోదీ తీసుకుంటున్న చొరవను కొనియాడారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, "బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఇది బడుగు, బలహీన వర్గాలకి న్యాయం జరిగే దిశగా ఒక కీలక అడుగు. బీసీల శాస్త్రీయ గణాంకాలు లేకపోవడం వల్ల అనేక సంక్షేమ పథకాల అమలులో వారికి నష్టమవుతోంది. కులగణన వచ్చి, ఈ లోటు తొలగిపోతుంది," అని పేర్కొన్నారు.

**కాంగ్రెస్పై తీవ్ర వ్యాఖ్యలు:**

కులగణనను తమ ఘనతగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని, కానీ వారే గత యూపీఏ పాలనలో దీన్ని ఎందుకు చేపట్టలేకపోయారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. "కేవలం ఓట్లు దక్కించుకోవడానికే ముస్లింలను బీసీలుగా చేర్చే కుట్రలకు కాంగ్రెస్ పాల్పడుతోంది. బీసీల హక్కుల కోసం నిజంగా పోరాడేది బీజేపీ మాత్రమే," అని విమర్శించారు.

**నినాదాలతో మార్మోగిన వేదిక:**

ఈ కార్యక్రమంలో "మోడీ జిందాబాద్", "కులగణన వర్ధిల్లాలి", "బీసీలకు న్యాయం జరగాలి" వంటి నినాదాలతో వేదిక మార్మోగింది. నేతలు మోదీ పాలనను ప్రశంసిస్తూ, బీజేపీనే బీసీల కోసం పనిచేస్తున్న పార్టీ అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ.రమేష్, శీలం పాపారావు, జ్వాల నరసింహారావు, అల్లిక అంజయ్య, శ్యాం రాథోడ్, మందడపు సరస్వతి, రుద్ర ప్రదీప్, పమ్మి అనిత, రీగన ప్రతాప్, వీరెల్లి రాజేష్ గౌడ్, మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, యుగంధర్ వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు



**టీ మీడియా,మే 1,ఖమ్మం:**

ప్రముఖ కంపెనీ ఎక్సెల్ఆర్ సొల్యూషన్స్ కు తమ కళాశాలకు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన చివరి సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఎంపికలలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించగలిగారని తెలిపారు. విద్యార్థులు విలువలతో కలిగిన క్రమశిక్షణతో పని చేయాలని దిశానిర్దేశం చేసారు. హైదరాబాద్ సైబర్ టవర్స్ కేంద్రంగ నడపబడుతున్న ఎక్సెల్ఆర్ సొల్యూషన్స్కు ఫుల్ స్టాక్ డెవలపర్ మరియు క్వాలిటీ అస్యూరెన్స్కు సంబంధించిన ఉద్యోగాలను బుధవారం నిర్వహించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. రాత పరీక్ష మరియు గ్రూప్ డిస్కషన్స్ ద్వారా ఎంపికలు నిర్వహించగా ఈ.సి.ఈ., సి.ఎస్.ఈ. కు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రెండు నెలల పాటు శిక్షణను అందిస్తారని, తదనంతరం వార్షిక ఆధాయంగా 3 నుండి 6 లక్షల వరకు అందుకుంటారని తెలిపారు. జావా, పైథాన్ వంటి డిమాండ్ ఉన్న కోర్సులతో పాటు సాఫ్ట్వేర్ టెస్టింగ్కు అంతర్జాతీయంగ ఆధరణ ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. సాఫ్ట్వేర్ క్వాలిటీ టెస్టింగ్లో సెలీనియంకు మంచి ఆదరణ ఉందని ఎంపికైన విద్యార్థులు ప్రావీణ్యం సాధించడం ద్వారా మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. సి.ఎస్.ఈ. నుండి 17 మంది ఫుల్ స్టాక్ డెవలపర్ గా మరియు ఈ.సి.ఈ నుండి 5 మంది విద్యార్థులు క్వాలిటీ అస్యూరెన్స్ సెలీనియం టెస్టర్గా ఎంపికవడం హర్షణీయం అని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎక్స్ఎల్ఆర్ సొల్యూషన్స్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఆర్. అవినాష్ మరియు హెచ్.ఆర్ శిల్ప తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా౹ఎ యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఉగ్రవాదిని మట్టుబెడతాం

- మోదీ ప్రభుత్వంలో ఎవరూ తప్పించుకోలేరు
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా



**టీ మీడియా,మే 1,ఢిల్లీ బ్యూరో:**

దేశం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించడమే మోదీ సర్కారు సంకల్పమని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ప్రతి ఒక్క ఉగ్రవాదిని మట్టుబెడతామని పునరుద్ఘాటించారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా, నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఏ ఉగ్రవాది తప్పించుకోలేరని చెప్పారు. ఉగ్రవాదంపై పోరులో ప్రపంచమంతా భారత్తో నిలుస్తోందన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించే వరకు పోరాటం ఆగదన్న అమిత్ షా, ఉగ్రదాడికి పాల్పడినవారికి తగిన శిక్ష విధిస్తామనిపునరుద్ఘాటించారు.ప్రధాని మోదీ నాయకత్వంలో అది ఈశాన్య ప్రాంతాలు కావచ్చు, వామపక్ష తీవ్రవాద ప్రాంతాలు కావచ్చు లేదా కశ్మీర్లోని ఉగ్రవాద ప్రాంతాలు కావచ్చు. ప్రతిదానికి మేము గట్టి సమాధానం ఇచ్చాం. ఈ పిరికిపంద దాడి ద్వారా తాము పెద్ద విజయం సాధించినట్లు ఎవరైనా భావిస్తుంటే ఒక విషయం అర్థం చేసుకోండి. ఇది మోదీ ప్రభుత్వం ఎవరూ తప్పించుకోలేరని గ్రహించాలి. దేశంలోని ప్రతి అంగుళం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించడమే మా సంకల్పం అన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి: తాసిల్దార్ సునీతా



**టీ మీడియా,మే 1, ముదిగొండ :**

ముదిగొండ మండల పరిధిలోని వల్లభి, వనంవారి కిస్టాపురం, చిరుమర్రి, సువర్ణాపురం, న్యూ లక్ష్మీపురం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, ఏపీఎం కల్పన క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భం గా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసేలా చూడాలని ఏపీఎం కల్పనా ని ఆదేశించారు కొన్ని కేంద్రాల వద్ద మంచి నీటి వసతి లేకపోవడంతో సొసైటీ వారితో మాట్లాడి మంచి నీటి వసతి ఏర్పాటు చేయించారు రైతులు ఖచ్చితంగా తూర్పార పట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు కొన్ని మిల్లుల వాళ్ళు 5 నుంచి 10 కేజీల వరకు కోతలు విదిస్తున్నారని రైతులు చెప్పడంతో సంబంధిత మిల్లు యజమానులపై జిల్లా ఉన్నత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం వల్లభి గ్రామంలో రిజిస్టర్లను పరిశీలించి సెంటర్ ఇన్చార్జీలకు పలు సూచనలు చేసి త్వర త్వరగా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కాటాలు వేసి మిల్లులలో ఏం అయినా సమస్యలు ఉంటే తెలియ జేయమన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం కల్పన, సీసీ రామారావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి (సీనియర్ అసిస్టెంట్) నాగ లక్ష్మి తదితరులు ఉన్నారు.



## గోల్కొండ బోనాలకు డేట్ ఫిక్స్

### -షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు

**టీ మీడియా,మే 1,హైదరాబాద్:** నగరంలో నిర్వహించే బోనాల సంబరాల షెడ్యూల్ను దేవాదాయశాఖ అధికారులు విడుదల చేశారు. చారిత్రక గోల్కొండ బోనాలతో పాటు పాతబస్తీ లాల్దర్వాజా బోనాలు, సికింద్రాబాద్ బోనాల తేదీలను కూడా ప్రకటించారు. మరో రెండు నెలల్లో ఈ బోనాల సంబరాలు మొదలు కానున్నాయి. తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే పండుగల్లో బోనాలు ఒకటి.

రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ తేదీలను పరిశీలిస్తే.. చారిత్రక గోల్కొండ కోట శ్రీజగదాంబిక అమ్మవారి బోనాలు జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీతో ముగుస్తాయి. ఇక సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు జూలై 13న, లాల్దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలు జూలై 20న జరగనున్నాయి. గతేడాది గోల్కొండ బోనాలలో 25 లక్షల మంది భక్తులు పాల్గొనగా, ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

**షెడ్యూల్ ఇదే..**

జూన్ 26వ తేదీ గురువారం మొదటి బోనం, 29వ తేదీ ఆదివారం రెండవ బోనం, జూలై 3వ తేదీ గురువారం మూడవ బోనం, 6వ తేదీ ఆదివారం నాల్గవ బోనం, 10వ తేదీ గురువారం ఐదవ బోనం, 13వ తేదీ ఆదివారం ఆరవ బోనం, 17వ తేదీ గురువారం ఏడవ బోనం, 20వ తేదీ ఆదివారం 8వ బోనం, 24వ తేదీ గురువారం 9వ బోనం నిర్వహించనున్నారు.

## మమ్మల్ని ఆదర్శంగా తీసుకోండి

### కేంద్రానికి రేవంత్ సూచన



**టీ మీడియా,మే 1,హైదరాబాద్:** దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేస్తామంటూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కులగణన నిర్ణయం విషయంలో రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని.. రాహుల్ పాదయాత్రలో కుల గణనపై చర్చ చేశారన్నారు. కుల గణన చేయాల్సిందేనని రాహుల్ తేల్చి చెప్పారని తెలిపారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు.కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. తూతూ మంత్రంగా కుల గణన చేస్తే దానితో ఎలాంటి ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. కుల గణన దేశాన్ని జిరాక్స్ తీసినట్టు అవుతుందన్నారు. జిరాక్స్ తీస్తే రోగం ఏంటి? ఏ మందు వేయాలి అని తెలుస్తుందని తెలిపారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ను నియమించినట్లు చెప్పారు. మంత్రుల కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు.

తెలంగాణ మోడల్ దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు..